# 10th SANSKRIT COMPOSITE COURSE

## SANSKRIT, PAPER - II

*Time: 1 Hour*
*Maximum Marks: 20*

**सूचना**

1) सुीपष्टमुचितं समाधानं चदत्त ।
2) संस्कृत भाषाप्रयोगे देवनागरी लिपिः उपयोक्तन्या ।

I. वाशिष्टः राजानं किमपृच्छत्? राजा किमवदत्? — 5 Marks

(अथवा)

हिमालयः अतिथीन् कथमर्चयामास?

II. वातीपत्रिकानां प्रयोचनं कीदृश्यम्? — 5 Marks

(अथवा)

प्राङ्कुरस्य प्रज्ञ कीदृशी

III. न द्वौ सन्दर्भे थारन्यात । — 2 × 2 = 4 Marks

1. विनियोगप्रसादा हि कङ्कसः प्रङ्कसः प्रभविष्णुषु ।
2. शोकिन बुदिदद्धिः भ्रष्टा भवति ।
3. नारायण ! अखिलगुरो ! भगवन् ! नमस्ते ।
4. सुप्रमोन इव हृदः ।

IV. वज्रादपि कटोराणि .... इत्यादि श्लोकं लिखत । — 2 Marks
महात्मानी ............... इत्यादि श्लोकं लिखत ।

V. अ. द्वौ सन्धत्त । — 2 × 1 = 2 Marks

1. कः + अपि    2. गुण + उपेतम्    3. ताम्र + अधरः    4. येन + अत्र

आ. द्वयोः वचनान्तरे लिखत । — 2×½=2 Marks

1. पिता ........    2. लभते ..........    3. माता .........    4. वध्वाम् ........

इ. द्वयोः विग्रह वाक्ये लिखत । — 2×½ =2 Marks

1. मनिपरम्परा    2. विप्रोत्तमः    3. गुरुगृहम्    4. त्रलोचनवधुः

**సిలబస్ – పద్యభాగం पध्यभागः**

1. **सुभाषितानि** = సుభాషితాలు
2. **राजदम्पतयोः गुरुदर्शनम्** = రాజదంపతుల గురుదర్శనం
3. **कन्यावरणम्** = కన్యను వరించడం
4. **रामसमागमः** = రాముడి సమాగమం

1. **श्रीशङ्कराचार्यस्य बाल्यम्** - శ్రీ శంకరాచార్యుని బాల్యం
2. **विक्रमस्य वदान्यता** - విక్రముని దాన శీలత
3. **वार्तापत्रिकाः** - వార్తాపత్రికలు
4. **श्रीमलयालस्वामी - संस्कृत भाषासेवा** - మలయాలస్వామి – సంస్కృత భాషాసేవ
5. **गजेन्द्रमोक्षः** - గజేంద్రమోక్షః

अनुवन्धः

1. केचन सुबन्तशब्दाः - శబ్దాలు

2. धातवः - ధాతువులు

**1. राजदम्पतो किमर्थं वसिष्ठष्टाश्रम मगच्छतम?**

**(రాజదంపతో కిమర్థం వశిష్ఠాశ్రమ మగచ్ఛతమ్)**

**రాజ దంపతులు ఎందుకు వశిష్ఠుని ఆశ్రమానికి వెళ్లిరి?**

**జ.** సూర్యవంశ రాజుల్లో ప్రముఖుడు దిలీపుడు. అతని భార్య సుదక్షిణదేవి. ఆమె ఎల్లప్పుడు భర్తను అనుసరించే స్వభావం కలది. ఆ రాజదంపతులకు చాలా కాలం వరకు సంతానం లేదు. దిలీపుడు అనుకూలవతి, దృఢచిత్తయైన సుదక్షిణాదేవి యందు కుమారుడు కలగాలనే కోరికతో ఉండేవా డు. దిలీపుడి మనోరథం నెరవెరలేదు. ఏదైనా అనుష్ఠానం చేయదలచిన వాడై తన రాజ్యభారాన్ని మంత్రుల భుజస్కందాలపై ఉంచాడు.

సంతానం కోరుతోన్న ఆ దంపతులు బ్రహ్మను ఆరాధించి, సంతానం లేక పోవడానికి గల కారణం తెలిసికొనుటకు, సంతానం కోసం అనుష్ఠాను చేయుటకు గురువైన వశిష్ఠుని ఆశ్రమమునకు ఏగిరి.

''अथाभ्चर्च्य विधातरं प्रयतों पुत्रकाम्यया ।
तों दम्पती वसिष्टस्य गरीर्जग्मतुरा श्रमम ।।''

**कविपरिचयः** మహాకవి కాళిదాసు రచించిన ''రఘు వంశం'' అనే మహాకావ్యం నుంచి స్వీకరించిన **राजदम्पत्योः गुरुदर्शनम** అనే పాఠ్యభాగం నుంచి గ్రహించారు.

**2. वसिष्टाश्रमः कथमासीत्?**

**వశిష్ఠాశ్రమః కథమాసీత్?**

**వశిష్ఠుని ఆశ్రమం ఏ విధంగా ఉండెను?**

**జ.** సూర్యవంశ రాజుల్లో ప్రముఖుడు దిలీపుడు. అతని భార్య సుదక్షిణదేవి ఆ రాజదంపతులకు చాలా కాలము వరకు సంతానం లేదు. దిలీపుడు అనుకూలవతి, దృఢ చిత్తయైన సుద క్షిణాదేవియందు కుమారుడు కలగాలనే కోరికతో ఉండేవాడు. సంతానం కోసం కులగురువైన వశిష్ఠుని దర్శించడానికి ఆశ్రమానికి వెళ్లిరి. రాజ దంపతులు వశిష్ఠుని ఆశ్రమం చేరేసరికి సాయంకాలమైంది, ఆ సమయంలో మునులు నిత్య విధులకు కావాల్సిన సమిధలు, దర్భలు, పండ్లును తీసుకొని వస్తుండగా అగ్ని దేవుడు బాలకునివలె ఎదురేగెను.

ऊग

స్వచ్ఛమైన వాతావరణం, నిర్మల ప్రకృతి, చెట్లు, పొదలు లతాగుల్మములు, ఫలపుష్ప భరితములై అందమైన లేళ్లతో, పచ్చిక మైదానాలతో ఆ వశిష్ఠ మహర్షి ఆశ్రమం చాలా మనోహరంగా ఉంది.

**कविपरिचयः** ''మహాకవి కాళిదాసు'' రచించిన రఘువంశమనే మహాకావ్యం నుంచి స్వీకరించిన

**राजदम्पत्योः गुरुदर्शनम** అనే పాఠ్యభాగం నుంచి గ్రహించారు.

**3. वसिष्ठः राजानं किमपृच्छत? राजा किमवदत?**

**(వశిష్ఠుడు రాజును ఏమని అడిగెను? రాజు ఏమి పలికెను?)**

**జ.** సూర్యవంశ రాజుల్లో ప్రముఖుడు దిలీపుడు. అతని భార్య సుదక్షిణాదేవి. ఆ దంపతులకు సంతానం లేదు. దిలీపుడు అనుకూలవతి, దృఢచిత్తయైన సుదక్షిణ యందు కుమారుడు కలగాలనే కోరికతో ఉండేవాడు. సంతానం కోసం కుల గురువైన వశిష్ఠున్ని దర్శించడానికి ఆశ్రమానికి వెళ్లారు. వశిష్ఠ మహర్షి దిలీపుడిని రాజ్యాంగం లందు యోగ క్షేమాలు ప్రశ్నించాడు. ఆ దిలీపుడు అదర్వణ వేద పారంగతుడైన వశిష్ఠునితో ఈ విధంగా పలికెను. ఓ గురుదేవా! నా రాజ్యంలో సప్త రాజ్యంగముల్లో క్షేమం పుష్కలంగా ఉంది.

**दैवीनां मानुषीणां च प्रतिकर्त त्वमापदाम**

బ్రహ్మ మానసపుత్రుడవైన నీవు నా మంచి చెడులను చక్కగా చూస్తుండగా నాకు ఆపదలు ఎలా వస్తాయి? సంపదలు ఎలా తగ్గుతాయి? నాకు సంపదలకు కొదవలేదు.

**सानुबन्धाः कथं न स्चः सम्पदो मे निरापदः**

మహర్షిః నా ఆగమన ప్రయోజనాన్ని వివరిస్తున్నాను. మీ కోడలైన సుదక్షిణకు ఇంత వరకు సంతానం లేదు. అందువల్ల సప్తద్వీపాలతో రత్నగర్భయై అలరారుచున్న ఈ రాజ్యం వల్ల నాకు సంతోషం కలగడం లేదు. తపస్సు, దానం వల్ల కలిగే పుణ్యం పరలోకంలో మాత్రమే సుఖం కలిగిస్తుంది. కానీ పవిత్ర వంశంలో జన్మించిన సంతానం వల్ల ఈ లోకంలోనే కాకుండా పరలోకంలో కూడా సుఖం కలుగుతుంది.

**सन्ततिः शुद्ध वंश्या त परत्रेह च शर्मणे ।**

**సంతతి శ్శుద్ధ వంశ్యాతు పరతేహచ శర్మణే**

ఓ బ్రహ్మర్షీ! సంతానం లేని నన్ను స్వయంగా నీరు పోసి పెంచి, పండ్లులేని ఆశ్రమ వృక్షంగా చూస్తూ బాధపడరేమి? ఇక్ష్వాకు వంశ రాజులకు దుర్లభమైన ఫలాలు నీయందు స్వాధీనమై ఉన్నవి.

**इक्ष्वाकुणां दरपे र्थे त्वदधीना हि सिध्दयः**

వారికి ఎప్పుడు ఆపదలు కలిగినా రక్షించేవాడవు నీవే! కాబట్టి నన్ను పితృ రుణం నుంచి విముక్తుడిని అయ్యేలా చేయగలవాడవు నీవే! అంటూ దిలీపుడు సంతానం లేమిని వివరించి, సంతానం కోసం వశిష్ఠుడిని ప్రార్థించాడు.

**कविपरिचयः** ''మహాకవి కాళిదాసు'' రాసిన రఘువంశమనే మహాకావ్యం నుంచి స్వీకరించిన **राजदम्पत्योः गुरुदर्शनम** అనే పాఠ్యభాగం నుంచి గ్రహించారు.

**4. सः राज्ञः सन्तत्य भावकारणं किमवदत्**

**(సఃరాజ్ఞః సన్తత్య భావకారణమే కిమవదత్)**

**ముని రాజునకు సంతానం లేక పోవడానికి కారణం ఏమని చెప్పెను?**

**జ.** సూర్యవంశం రాజుల్లో ప్రముఖుడు దిలీపుడు అతడి భార్య సుదక్షిణా దేవి. ఆ రాజ దంపతులకు చాలా

కాలం వరకు సంతానం లేదు. సంతానం కోసం కులగురువైన వశిష్ఠుని దర్శించడానికి ఆశ్రమానికి వెళ్లారు.

దిలీపుడు సంతానం లేకపోవటానికి కారణం తెలిపి, తగిన ఉపాయం చెప్పాల్సిందిగా  గురువైన వశిష్ఠుడిని కోరాడు. అప్పుడు వశిష్ఠుడు ఏకాగ్రమైన మనస్సుతో దిలీపుడికి సంతానం లేక పోవడానికి యధార్థాన్ని గుర్తించి ఇలా వివరించెను. ఓ రాజా! పూర్వం నీవు ఇంద్రుడిని సేవించడానికి వెళ్లి భూమికి రాజ్యానికి తిరిగి వస్తుండగా కల్పవృక్షం నీడలో కామధేనువు విశ్రమించి ఉండెను. ఆ సమయంలో నీ భార్య ఋతు స్నాతయై ఉన్నది. వెంటనే వెళ్లకపోతే ధర్మలోపం జరుగుతుందనే భయంతో కామధేనువుకు ప్రదక్షిణ చేయకుండా వెళ్లావు. అప్పుడు కామధేనువు కోపంతో ఓ రాజా! ఎందువల్ల నన్ను తిరస్కరించి వెళ్తున్నావో ఆ కార్యం సిద్ధించదు. అందువల్ల నీకు సంతానం కలుగదు. నా కూతురైన నందినీ ధేనువును సేవిస్తే నీకు సంతానం కలుగుతుందని శపించింది. ఆ శాపం ఆకాశ గంగ యందలి దిగ్గజాల రోద వల్ల నీకు వినబడలేదు. నీ సారధి కూడా వినలేదు అని శాప వృత్తాంతం తెలియజేశాడు.

ప్రతి భాద్నాతిహిశ్రేయః పూజ్యా పూజా వ్యతిక్రమః

**प्रतिबध्नाति हि श्रेयः पूज्यपूजाव्यतिक्रमः ।**

పూజ్యులను పూజింపకపోవడం వల్ల శ్రేయస్సుకు ఆటంకం కలుగుతోంది. అందువల్ల నందినీ ధేనువును సేవించి సంతానం పొందమని వశిష్ఠుడు దిలీపుడికి తెలిపాడు.

5. **सन्तानार्थं राज्ञो मुनि) कीदृशं नियमं अकल्पयत्**

**సంతానార్థం రాజ్ఞేమునిః కీదృశం నియమం అకల్పయత్.**

జ. సూర్యవంశ రాజుల్లో ప్రముఖుడు దిలీపుడు. అతడి భార్య సుదక్షిణదేవి ఆ రాజ దంపతులకు చాలా కాలం వరకు సంతానం లేదు. సంతానం కోసం కుల గురువైన వశిష్ఠుడిని దర్శించడానికి ఆశ్రమానికి వెళ్లారు.

దిలీపుడు గురువైన వశిష్ఠుడికి సంతానం లేకపోవటానికి కారణం తెలిపి, తగిన ఉపాయం చెప్పాల్సిందిగా కోరాడు. అప్పుడు వశిష్ఠుడు ఏకాగ్రమైన మనస్సుతో దిలీపునికి సంతానం లేకపోవడానికి కామధేనువు శాపమే కారణమని శాప వృత్తాంతాన్ని తెలిపాడు. పూజ్యులను పూజింపకపోవడం వల్ల శ్రేయస్సుకు ఆటంకం కలుగుతోంది.

**प्रतिबध्नाति हि श्रेयः पूज्यपूजाव्यतिक्रमः ।**

అందువల్ల నందిని ధేనువును శుచియై సతీసమేతంగా సేవించి సంతానం పొందమనెను.

ఆ సమయంలో నందిని ధేనువు అటువైపుగా వచ్చింది అప్పుడు వశిష్ఠుడు దిలీపుడితో ''ఓ రాజా! మనం శుభాలను కలిగించే నందిని ధేనువు తలస్తుండగానే మన ఎదుట వచ్చింది. నీవు త్వరలో కార్యసిద్ధుడవు కాగలవు'' అంటూ నందిని ధేనువును పూజించడానికి కొన్ని నియమాలు వివరించెను. ఓ రాజా! నీవు, నా భార్యను సుదక్షిణయు కందమూలాదులను ఆహారంగా తీసుకొంటూ మిమ్మలను

అనుగ్రహించే వరకు ఆ నందినీ ధేనువును సేవించండి. అభ్యాసంతో విద్యప్రసన్నమైనట్లు మీ సేవతో నందినీ ధేనువు ప్రసన్నురాలు కాగలదు.

**विध्यासभ्यसनेमेव प्रसादयित मर्हसि**

నీ భార్య సుదక్షిణ భక్తి శ్రద్ధలతో, నియమనిష్టలతో పూజించి ప్రాతఃకాలమున తపోవనము వరకు ధేనువును అనుసరించాలి. సాయం కాలంలో ఎదురుగా వెళ్లి తీసుకొని రావాలి.

**प्रयता प्रातर्वनेत सायं प्रन्यदरवजेदपि**

ఈ విధంగా నీపై అనుగ్రహం కలిగే వరకు ధేనువును సేవించు. నీకు ఏ విఘ్నం కలుగదు, పుత్రులతో అగ్రేసరుడవు కాగలవు అని తెలిపాడు.

**कविपरिचयः** ''మహాకవి కాళిదాసు'' రచించిన రఘువంశం అనే మహాకావ్యం నుంచి స్వీకరించిన **राजदम्पत्योः गुरुदर्शनम** అనే పాఠ్యభాగం నుంచి గ్రహించారు.

**श्री शङ्कराचार्यस्य बाल्यम्**

1. **वेदनिष्टविप्र शङ्करः विषये किमवोचत्?**

**(వేదనిష్ట విప్రః శంకర విషయే కిమవోచత్)**

**వేదనిష్టులైన విప్రుల శంకరుని విషయంలో ఏమి పలికిరి?**

**జ.**కేరళ రాష్ట్రంలోని కలడి అనే అగ్రహారంలో శివ గురువు అనే బ్రహ్మణ పండితుడు ఉండేవాడు. అతని భార్య ఆర్యాంబ. ఈ దంపతులకు చాలాకాలం వరకు సంతానం కలుగ లేదు. సంతా నం కోసం చింతిస్తుండేవాడు. పరమేశ్వరుడిని ఆరాధించడం ద్వారా తమకు సంతానం కలుగు తుందని భావించి ఆ దంపతులు అనన్యమైన భక్తితో శంకరుని ఆరాధించారు. ఒక రోజు నిద్రిస్తు న్న శివ గురువునకు స్వప్నంలో భగవంతుడైన శంకరుడు ప్రత్యక్షమయ్యాడు. సర్వజ్ఞుడు సమస్త శక్తి సంపన్నుడైన అల్పాయుష్షు కలిగిన పుత్రుడు కలుగునని శంకరుడు వరమిచ్చాడు. పరమేశ్వరుడి అనుగ్రహం వల్ల వారికి ఒక శుభముహూర్తంలో శంకరుడు జన్మించెను. శంకరుడు జన్మించగానే, వేద పండితులైన బ్రాహ్మణులు జాతకాలు పరిశీలించి ఈ బాలుడు జ్ఞానంలో వేదజ్ఞుడైన బ్రహ్మతో సమానుడు, దయాగుణంలో ఈశ్వరుడితో సమానుడు, విష్ణువు మాదిరిగా విశాల హృదయుడు అవుతాడని తన అసంఖ్యాక గుణాలతో నిష్కలంక పవిత్రమైన కీర్తిని పొందుతాడని ఆశీర్వదించారు.

**''वेदज्ञेन समो ज्ञाने भविता शंभुना समः।**
**कारुण्ये हरिणा तुल्यो भविष्यति महामनाः।।**
**निष्कलङ्कां स्विकां कोतिं भुवि घास्यति पावनोम्।**
**असंख्यगणको बालो भविता''।।**

2. **एकदा शिवगुरोः स्वप्ने किम अभूत्?**

**ఏకదా శివగురోః స్వప్నే కిం అభూత్**

**(ఒకనాడు శివగురువు స్వప్నంలో ఏమి జరిగింది?)**

**జ.**కేరళ రాష్టంలోని 'కలడి' అనే అగ్రహారంలో శివ గురువు అనే బ్రహ్మణ పండితుడు కలడు. అతడి

భార్య ఆర్యాంబ. ఆ దంపతులకు చాలాకాలం వరకు సంతానం కలుగలేదు. సంతానం కోసం చింతిస్తుండేవారు. పరమేశ్వరుడిని ఆరాధించడం వల్ల తమకు సంతానం కలుగుతుందని భావించి ఆ దంపతులు అనన్యమైన భక్తితో శంకరుడిని ఆరాధింస్తుండేవారు. ఒక రోజు నిద్రిస్తున్న శివ గురువునకు స్వప్నంలో భగవంతుడైన అల్పా యుర్ధాయి ఉన్న పుత్రుడు కావాలా? లేదా మూఢుడు దీర్ఘాయి ఉన్న పుత్రుడు కావాలా? అని ప్రశ్నించాడు. అప్పుడు పండితుడైన శివగురువు తనకు అల్పాయుర్ధాయువు ఉన్న సమర్థుడైన కుమారుడు కావాలని శివున్ని కోరగా

''**एकदा निद्रावशगतस्य शिवगुरोः स्वप्ने भगवत् उमापतिः प्रत्यक्षोऽभूत्।।**''

సర్వజ్ఞుడు సమస్త శక్తి సంపన్నుడైన అల్పాయుష్షు కలిగిన, పుత్రుడు కలుగునని శంకరుడు వరమిచ్చెను.

**कविपरिचयः** బాలగణపతి భట్టు రచించిన శంకరాచార్య చరిత్రలోని **श्री शङ्कराचार्यस्य चरितम्** అనే పాఠ్యభాగం నుంచి గ్రహించారు.

3. **तौदम्पती सन्तानार्थं कंशरणमापुः?**

**తౌదంపతీసంతానార్థంకం శరణమాపుః**

**(ఆ దంపతులు సంతానం కోసం ఎవరిని శరణు వేడిరి).**

**జ.** కేరళ రాష్ట్రంలోని కలడి అనే అగ్రహారంలో శివ గురువు అనే బ్రహ్మణ పండితుడు కలడు. అతని భార్య ఆర్యాంబ. దంపతులకు చాలాకాలం వరకు సంతానం కలుగలేదు. సంతానం కోసం చింతిస్తుండేవారు. అన్ని కోరికలు తీర్చే, సర్వస మర్థుడు, సర్వజ్ఞుడైన పరమేశ్వరుడిని ఆరాధించి ఆయన కృపను సంపాదించినట్లైతే సంతానం కలుగుతుంది, పరమేశ్వరుని పూజించుట కాకుండా మరో మార్గం లేదని భావించిరి.

''**सर्वेष्टदान दीक्षितस्य सर्वसमथस्य सर्वज्ञस्य परमेश्वरस्य**

**समाराधनेनैव, तस्य कृपां संपध्य पुत्रं प्राप्स्याव नान्योऽध्वा**''

**कविपरिचयः** బాలగణపతి భట్టు రచించిన శంకరాచార్య చరిత్రలోని **श्री शङ्कराचार्यस्य चरितम्** అనే పాఠ్యభాగం నుంచి గ్రహించారు.

4. **आयम्बिा कदा पुत्रं सुषुवे? तस्य नाम किम्?**

**ఆర్యాంబా కధా పుత్రమ్ సుషువే? తస్య నామ కిం?**

**(ఆర్యాంబ ఎప్పుడు పుత్రునికనెను? ఆ కుమారుని పేరేమి?)**

**జ.** కేరళ రాష్ట్రంలోని కలడి అనే అగ్రహారంలో శివ గురువు అనే బ్రాహ్మణ పండితుడు కలడు. అతని భార్య ఆర్యాంబ. ఆ దంపతులకు చాలాకాలం వరకు సంతానం కలుగలేదు. సంతానం కోసం చింతిస్తుండేవాడు. పరమేశ్వరుడిని ఆరాధించడం వల్ల తమకు సంతానం కలుగుతుందని భావించి, ఆ దంపతులు అనన్య భక్తితో శంకరుడిని ఆరాధిం చారు. ఒక రోజు నిద్రిస్తున్న శివ గురువునకు స్వప్నంలో భగవంతుడైన శంకరుడు ప్రత్యక్షమ య్యాడు. సర్వజ్ఞుడు సమస్త శక్తి సంపన్నుడైన అల్పాయుష్షు కలిగిన, పుత్రుడు కలుగునని శంకరుడు వరమిచ్చెను. కొంత కాలానికి శుభలగ్నంలో సుమూహూర్తంలో

గ్రహాలన్నీ ఉచ్ఛస్థితిని కలిగిఉన్న సమయంలో ఆర్యాంబకు పుత్రుడు జన్మించెను.

**''शुभलग्ने सुमुहूर्ते नैकेषु ग्रहेषुच्छस्थान**

**स्थितेषु, साऽऽर्या पुत्र मेकं सुषुवे ।''**

శివ గురువు సంతోషించి, జాతకర్మ సంస్కారాలు నిర్వర్తించి, ఆ బాలుడికి శంకరుడు అని నామకరణం చేశాడు.

**कविपरिचयः** బాల గణపతి భట్టు రచించిన శంకరాచార్య చరిత్రలోని **श्री शङ्कराचार्यस्य चरितम्** అనే పాఠ్యభాగం నుంచి గ్రహించారు

5. **एकदा भिक्षार्थं गतः शङ्करः कामन्वग्रहीत्?**

**ఏకదా బిక్షార్థమ్ గతః శంకరః కామన్వగ్రహీత్?**

**(ఒక నాడు బిక్ష కోసం వెళ్లిన శంకరుడు ఎవరిని అనుగ్రహించెను?)**

**జ.** కేరళ రాష్ట్రంలోని కలడి అనే అగ్రహారంలో శివ గురువు అనే పుణ్య దంపతులకు పరమేశ్వరుని అనుగ్రహంతో శంకరాచార్యుడు జన్మించాడు. శంక రుడు బాల్యంలోనే కావ్యనాటకాలు, పురాణాలు, వేద విద్యను అభ్యసించి సర్వజ్ఞుడయ్యే ప్రజ్ఞను కనబర్చాడు. బ్రహ్మచారియైన శ్రీ శంకరుడు గురువు దగ్గరే నివశిస్తూ విద్యను అభ్యసిస్తుం డేవాడు. ఒకరోజు శంకరుడు భుక్తి కోసం నిర్ధనుడైన ఒక పేద బ్రహ్మణుడి ఇంటికి వెళ్లి ''**भवती भिक्षां देहि** (భవతీ బిక్షాందేహి)'' అని పలికాడు. బ్రహ్మచారి మాటలు విన్న ఆ బ్రహ్మణుని భార్య బిక్షవేయటానికి తన వద్ద ఏమీ లేక పోవడంతో ఇంట్లోని ఉసిరిక పండును బిక్షగా వేసింది. వారి దారిద్ర్యాన్ని తెలుసుకున్న శంకరుడు దయతో అక్కడే లక్ష్మీదేవిని ప్రార్థించి బంగారు ఉసిరిక పండ్ల వర్షాన్ని ఇంటి ముందు కురిపించాలని వారిని అనుగ్రహించాడు.

**करुणालुः श्रीशङ्कर स्तत्रैव कमलालयां श्रीदत्तां**

**भक्तथा स्तुत्व तध्दषितसुवणमितकैस्तद् गृहं पूरयामास**

**कविपरिचयः** బాల గణపతి భట్టు రచించిన శంకరాచార్య చరిత్రలోని **श्री शङ्कराचार्यस्य चरितम्** అనే పాఠ్యభాగం నుంచి గ్రహించారు.

**विक्रमस्य वदान्यता**

1. **रत्नपरीक्षकाः रत्नं साधु निरूप्य किमवदत्**

**(రత్నపరీక్షకాః రత్న సాధు నిరూప్య కిమవదత్)**

**(రత్న పరీక్షకులు రత్నాన్ని బాగా పరిశీలించి ఏమి పలికిరి)**

**జ.** విక్రమార్కుడు రాజ్యాన్ని పాలిస్తున్న సమయంలో సార్ధవాహుడు అనే ఒక రత్నాల వ్యాపారి రాజును సమీపించి అమూల్యమైన ఒక రత్నాన్ని విక్రమార్కుడికి సమర్పించాడు. విక్రమార్కుడు దేదీప్యమానంగా ప్రకాశిస్తున్న ఆ రత్నాన్ని తీసుకొని చూశాడు.

విక్రమార్కుడు రత్న పరీక్షకులను పిలిచి ''ఈ రత్నం ఎలాంటిది? దీని వెల ఎంత? నిర్ణయించి

చెప్పండి'' అని పలికాడు. రత్న పరీక్షకులు రాజు ఇచ్చిన రత్నాన్ని బాగా పరిశీలించి ''రాజా! ఈ రత్నం అమూల్యమైంది. దీని వెల నిర్ణయించే సమర్థులు ఎవరు ఇక్కడలేరు''.

''राजन्! अमूल्यमेत रत्नम्?

अस्य मूल्यं निर्णेतुं न केऽप्यत्र प्रभन्ति ।''

అని పలికెను.

**कविपरिचयः** ఈ **विक्रमार्क चरितम्** పంచమోపాఖ్యానం నుంచి గ్రహించిన ''**विक्रमस्य वदान्यता**'' అనే పాఠ్య భాగం లోనిది.

2. नाविकः किमुत्तरमदात्

(నావికః కి ముత్తర మదాత్)

నావికుడు ఏమని సమాధానమిచ్చెను?

జ.విక్రమార్కుడు రాజ్యాన్ని పాలిస్తున్న సమయంలో ''సార్ధవాహుడు అనే ఒక రత్నాల వ్యాపారి రాజును సమీపించి అమూల్యమైన ఒక రత్నాన్ని విక్రమార్కునికి సమర్పించాడు. విక్రమార్కుడు దేదీప్యమానంగా ప్రకాశిస్తున్న ఆ రత్నాన్ని తీసుకొని చూశాడు.

విక్రమార్కుడు రత్న పరీక్షకులను పిలిచి, ''ఈ రత్నం ఎలాంటిది? దీని వెల ఎంత? నిర్ణయిం చి చెప్పండి'' అని పలికాడు. రత్న పరీక్షకులు రాజు ఇచ్చిన రత్నాన్ని బాగా పరిశీలించి, ''రాజా! ఈ రత్నం అమూల్యమైంది. దీని వెల నిర్ణయించే సమర్థుడు ఎవరు ఇక్కడలేరు'' అని పలికాడు. ఆ మాటలు విన్న రాజు రత్నాల వ్యాపారికి తగిన ధనాన్ని ఇచ్చి ''ఓ సార్ధవాహుడా! ఇలాంటి రత్నం మరొకటి ఉందా? అని పలికాడు.

సార్ధవాహుడు రాజుతో ''దేవా! ఇక్కడలేవు. మా గ్రామంలో పది రత్నాలున్నాయి. ఓ రాజా! మీకు తీసుకోవాలనే కోరిక ఉంటే పంపుతాను'' అని పలికాడు. విక్రమార్కుడు సంతోషించి, ఒక్కొక్క రత్నానికి నాలుగు వేల బంగారు నాణెలుగా వెల నిర్ణయించి ఇచ్చాడు. తెలివిగల సేవకుడిని వ్యాపారి వెంట పంపుతూ ఎనిమిది రోజుల్లో తిరిగి రావాల్సిందిగా ఆజ్ఞాపించాడు.

సేవకుడు రత్నాలను తీసుకొని తిరిగి వస్తుండగా మార్గ మధ్యలో గొప్ప వర్షం వచ్చింది. వర్షంతో నది పొంగి రెండు తీరాలు దాటి ప్రవహిస్తోంది. అందువల్ల ఆ సేవకుడు నదిని దాటడానికి అసమర్థుడైన నావికునితో ''ఓ నావికుడా! రత్నాలు తీసుకొని వెళ్తున్న నన్ను ఈ నదిని దాటించు'' అని పలికాడు.

అప్పుడు నావికుడు సేవకునితో ''ఓ బాటసారి ఈ రోజు నది తీరం దాటి ప్రవహిస్తోంది. కాబట్టి నదిని ఏవిధంగా దాటించగలను? మహానదిని దాటడం, మహా పురుషులను అణచివేయడం, మహా పురుషులతో విరోధం అనేది దూరంగా వదిలి పెట్టాలి.''

महानदोप्रतरणं महापुरुषनिग्रहम् ।

महाजनविरोधं चद्गरतः पारवर्जयेत् ।।

**कविपरिचयः** ఈ **विक्रमार्क चरितम्** పంచమో పాఖ్యానం నుంచి గ్రహించిన ''**विक्रमस्य वदान्यता**'' అనే పాఠ్యభాగం లోనిది.

3. **भृत्यः नाविकः किमवदत्?**

**సేవకుడు నావికునితో ఏమనెను?**

**జ.** విక్రమార్కుడు రాజ్యాన్ని పరిపాలిస్తున్న సమయంలో ''సార్ధవాహుడు'' అనే ఒక రత్నాల వ్యాపారి రాజును సమీపించి అమూల్యమైన ఒక రత్నాన్ని విక్రమార్కుడికి సమర్పించాడు. విక్రమా ర్కుడు దేదీప్యమానంగా ప్రకాశిస్తున్న ఆ రత్నాన్ని తీసుకొని చూశాడు.

విక్రమార్కుడు రత్నపరీక్షకులను పిలిచి, ''ఈ రత్నము ఎలాంటిది? దీని వెల ఎంత? నిర్ణయించి చెప్పండి'' అని పలికాడు. రత్న పరీక్షకులు రాజు ఇచ్చిన రత్నాన్ని బాగా పరిశీలిం చి, ''రాజా! ఈ రత్నం అమూల్యమైంది. దీని వెల నిర్ణయించే సమర్థుడు ఎవరు ఇక్కడలేరు'' అని పలికారు. ఆ మాటలు విన్న రాజు రత్నాల వ్యాపారికి తగిన ధనం ఇచ్చి ''ఓ సార్ధవాహుడా! ఇలాంటి రత్నం మరొకటి కలదా? అని పలికాడు.

సార్ధవాహుడు రాజుతో ''దేవా! ఇక్కడలేవు. మా గ్రామంలో పది రత్నాలున్నాయి. ఓ రాజా! మీకు తీసుకోవాలని కోరిక ఉంటే పంపుతాను'' అని పలికాడు. విక్రమార్కుడు సంతోషించి, ఒక్కొక్క రత్నానికి నాలుగు వేల బంగారు నాణెలుగా వెల నిర్ణయించి ఇచ్చెను. తెలివి గల సేవకుడిని వ్యాపారి వెంట పంపుతూ ఎనిమిది రోజుల్లో తిరిగి రావాల్సిందిగా'' ఆజ్ఞాపించాడు.

సేవకుడు రత్నాలను తీసుకొని తిరిగి వస్తుండగా మార్గమధ్యలో గొప్ప వర్షం వచ్చింది. వర్షం వల్ల నది పొంగి రెండు తీరాలు దాటిప్రవహిస్తోంది. అందువల్ల సేవకుడు నదిని దాటడానికి అసమర్థుడైన నావికునితో ఓ నావికుడా! రత్నములను తీసుకొని వెళ్తున్న నన్ను ఈ నదిని దాటించు ''**नाविक! रत्नहरं मामिमां नदीत्तारय।**'' అని పలికాడు.

**वार्तापत्रिकाः**

1. **वार्तापत्रिकासु कीदृश्यः वार्ताः प्रकश्यन्ते?**

**(వార్తాపత్రికాసు కీదృశ్యః వార్తా ప్రకాశ్యన్తే?)**

**వార్తాపత్రికల్లో ఎలాంటి వార్తలు ప్రచురితమవు తున్నాయి?**

**జ.** వార్తాపత్రికల్లో రాజకీయ వార్తలు, ప్రాంతీయ వార్తలు, సమస్త భారత దేశానికి సంబంధించిన వార్తలు, పట్టణానికి గ్రామానికి సంబంధించిన వార్తలు, సంపాదకీయం, ఆటలకు సంబంధించిన విషయాలు, సినిమాల వార్తలు, వ్యాపార వార్తలు మొదలైనవి తెలియజేస్తున్నాయి. అంతేకాక ''విషయాంతరం'' అనే శీర్షికల్లో చలి, ఎండ వర్షపా తం మొదలైన పరిస్థితులు, వారఫలాలు, సభలు, ప్రముఖుల ఉపన్యాసాలు, రైలు, విమానముల కాలనిర్ణయ పట్టిక, రేడియో, టీవీ కార్యక్రమ విశేషాలు వార్తాపత్రికల్లో ప్రచురిత మవుతున్నాయి.

**कविपरिचयः** చెలమచెర్ల వేంకటశేషాచార్యులు రాసిన **वार्तापत्रिकाः** అనే పాఠ్యభాగం నుంచి గ్రహించారు.

**2. वार्तापत्रिकानां प्रयोजन कोदृशम्?**

**(వార్తపత్రికానాం ప్రయోజనమ్ కీదృశమ్)**

**వార్తాపత్రికల ప్రయోజనేమి?**

**జ.**ప్రపంచంలో అనేక దేశాలు, దేశాల్లోని అనేక ప్రాంతాల అన్యోన్య స్నేహభావం, మంచి అభిప్రాయాలు పత్రికల వల్ల పెరుగుతోంది. ప్రజల మనోభావాలు తెలియజేయడానికి వార్తా పత్రికలు బాగా ఉపయోగపడుతున్నాయి. దేశ భక్తులు, దేశ నాయకులు వ్యక్తం చేస్తున్న అభిప్రా యాలు పత్రికల ద్వారా తేలికగా సామాన్య ప్రజల కు చేరుతున్నవి. వార్తాపత్రికలే లేకపోతే ప్రజల చైతన్యం సుస్పష్టంగా గోచరము.

**कविपरिचयः** చెలమచెర్ల వేంకటశేషాచార్యులు రాసిన **वार्तापत्रिकाः** అనే పాఠ్య భాగం నుంచి గ్రహించారు.

**3. विध्यार्थिभिः वार्तापत्रिकाः किमर्यं पढनोयाः**

**(విద్యార్థిధిః వార్తాపత్రికాః కిమవర్థం పధనీయాః)**

**విదార్థులచే వార్తాపత్రికలు ఎందుకు చదవవలెను?**

**జ.**ఆధునిక సమాజంలో వార్తాపత్రికలకు విశేష స్థానముంది. విభిన్న పత్రికలు, విషయ వైవిధ్యంతో ప్రజలను జాగృతం చేస్తున్నాయి. విద్యార్థులందరు వార్తాపత్రికలను తప్పనిసరిగా చదవడం మంచిది. ఎందుకంటే వార్తాపత్రికలు కేవలం వార్తలనేగాక ఇతర విషయాలు కూడా తెలియజేస్తున్నాయి. వార్తాపత్రికలు విశాల భావనను పెంపొందిస్తున్నాయి. వీటి ద్వారా శాస్త్ర సాంకేతిక విషయాలు కూడా సులభంగా గ్రహిం చవచ్చు. ప్రభుత్వ, ప్రజల  అభిప్రాయాలు వ్యక్తమ వుతాయి. అందువల్ల విద్యార్థులు లోకజ్ఞానం కోసం పత్రికలు చదవాలి.

**कविपरिचयः** చెలమచెర్ల వేంకటశేషాచార్యులు రాసిన **वार्तापत्रिकाः** అనే పాఠ్యభాగం నుంచి గ్రహించారు.

**श्रीमलयालस्वमी - संस्कृत भाषासेवा**

**1. स्वामिनः लोकोपकारकाणि कार्याणि कानि?**

**(స్వామినః లోకోపకారకాణి కార్యణికాని)**

**స్వామి లోకానికి ఉపయోగపడే పనులను ఏమి చేశారు?**

**జ.**స్వామి లోకానికి ఉపయోగపడే పనులను అనేకం చేశాడు. శ్రీ మలయాళ స్వామి 'ఏర్పేడు' అనే గ్రామంలో వ్యాసాశ్రమాన్ని స్థాపించారు. సంస్కృత భాషాప్రచారానికి ఆశ్రమంలో సంస్కృత విద్యాలయాన్ని నెలకొల్పి పాఠశాలలో జాతి, కుల వర్గ భేదాలు పరిత్యజించి అందరికి సంస్కృతం చదవడానికి అవకాశం కల్పించాడు. కర్మ – భక్తి – ధ్యాన – జ్ఞాన యోగ ప్రచారానికి యదార్ధ భారతి అనే పత్రికను ప్రారంభించారు. (బ్రహ్మ విద్యా ప్రచారానికి పాఠశాల నిర్మించారు. స్త్రీలు భారతీయ సంస్కృతి ఆదర్శప్రాయులని, వారికి సంస్కృత పరిచయం అత్యంత ఆవశ్యమని భావించి కన్యా గురుకులం కూడా స్థాపించాడు. ఇక్కడ స్త్రీలకు ఉచిత భోజన వసతి కల్పించి ఉచిత విద్యాబోధన కూడా ఏర్పాటు చేశారు.

**कविपरिचयः** శ్రీ సముద్రాల లక్ష్మయ్య రాసిన **श्रीमलयालस्वमी - संस्कृत भाषासेवा** అనే పాఠ్యభాగం నుంచి గ్రహించారు.

**गजेन्द्रमोक्षः**

**1. अगस्त्यः इन्द्रद्युम्नं किमर्थ शशाप?**

**(అగస్త్యః ఇంద్రద్యున్నం కిమవర్థం శశాప)**

**అగస్త్యుడు ఇంద్రద్యుమ్నుడిని ఎందుకు శపించాడు?**

**జ.** ఇంద్రద్యుమ్నుడు పాండ్య దేశానికి రాజు. గొప్ప విష్ణుభక్తుడు. చాలా కాలం ధర్మబద్ధంగా రాజ్యాన్ని పాలించి వృద్ధాప్యంలో కుమారునికి రాజ్యాన్ని అప్పగించి మలయ పర్వతంపై నివశిస్తూ ఉన్నాడు. ఒక రోజు అతడు విష్ణుపూజలో నిమగ్నుడై ఉన్న సమయంలో అగస్త్య మహర్షి శిష్యులతో కలసి అక్కడికి వచ్చాడు. మౌనంగా ఉన్న ఇంద్రద్యుమ్నుడు పూజా భంగం కల్గుననే భయంతో అతిథిగా వచ్చిన అగస్త్యమహర్షికి ఎదురేగి అతిథ్యంతో గౌరవించలేదు. దాంతో కోపగించిన అగస్త్య మహర్షి ఇంద్రుద్యుమ్నుని ఏనుగుగా కమ్మని శపించాడు.

**कविपरिचयः** వ్యాసమహర్షి రాసిన భాగవతం లోని అష్టమస్కంధం నుంచి గ్రహించిన **गजेन्द्रमोक्षः** అనే పాఠ్యభాగం నుంచి గ్రహించారు.

**2. नारायणं दृष्ट्वा गजः किमकरोत्?**

**(నారాయణం దృష్ట్వా గజః కినుకరోత్)**

**విష్ణువును చూసి ఏనుగు ఏమి చేసింది.?**

**జ.** గజేంద్రము తన పరివారముతో కలిసి జలక్రీడలు చేయడానికి సరస్సులోకి దిగింది. అప్పుడు ఒక మొసలి గజేంద్రాన్ని గట్టిగా పట్టుకొంది. బాధను సహింపలేక గజేంద్రము శ్రీ మహావిష్ణువును పలువిధాలుగా ప్రార్ధించింది.

''ఓ శ్రీ మహావిష్ణూ! నీవే నాకు రక్ష నీవే నన్ను కాపాడుము. నీవు దప్పవేరొకడు నాకు దిక్కులేదు'' అని అనేక విధములుగా విలపించింది. విష్ణువు గజేంద్రము ప్రార్థన విని దయ కల్గినవాడై గరుడ వాహనముపై శంఖు చక్రాలు ధరించి వచ్చుచుండెను. దూరం నుంచి విష్ణువు రాకను చూసి గజేంద్రము ఆనందించి తొండంతో పద్మమును పైకెత్తి భక్తితో ప్రణమిల్లెను.

**कविपरिचयः** వ్యాసమహర్షిచే రాసిన భాగవతంలోని అష్టమస్కంధం నుంచి గ్రహించిన **गजेन्द्रमोक्षः** అనే పాఠ్యభాగం నుంచి గ్రహించారు.

**कन्यावरणम्**

**1. आङ्गराः हिमवतं किमुत्तरं अदात्?**

**అంగీరాః హిమవతం కిముత్తరం అదాత్?**

**అంగీరసుడు హిమవంతునితో ఏమని సమాధానము చెప్పెను?**

**జ.** అంగీరసుడు మొదలైన సప్తర్షులు హిమవంతుని వద్దకు వచ్చారు. హిమవంతుడు వారికెదురేగి

స్వాగతం పలికి అర్ఘ్యపాద్యాదులచే గౌరవించి, అనేక విధాలుగా వారిని ప్రస్తుతించి కర్తవ్యాన్ని ఆదేశించమని కోరాడు. హిమవంతునితో అంగీరస మహాముని ఈ విధంగా పలికారు.

ఓయీ! హిమవంతా! నీ మనస్సు ఔన్నత్యం ఉన్నతమైంది ఊర్ధ్వ, అధో, పార్శ్వ భాగముల్లో విస్తరించి ఉండటం వల్ల నీవు త్రివిక్రముని కంటే గొప్పవాడవు. ఒక్క వామనావతారంలోనే విష్ణుమూర్తి త్రివిక్రముడిగా ముల్లోకాలను వ్యాపించాడు. అది అతనికి తాత్కాలికం కానీ నీవలా వ్యాపించి ఉండటం స్వాభావికం. కాఠిన్యాన్ని పాషాణ శరీరంలోనే ఉంచి భక్తి నమ్రమైన శరీరంతో మమ్మల్ని ఆరాధించడానికి సిద్ధమయ్యావు చాలా సంతోషం.

**कठिन्यं स्थावर् काये भवता सर्वमर्षितम्**

**इदं तु ते भक्तिनम्रं सतामाराधनं वपुः**

హిమవంతా! మా ఆగమనానికి కారణం చెప్తున్నా విను. మా రాక నీకు మేలే చేకూరుస్తుంది. మేము ఉపదేశకులం మాత్రమే పరమేశ్వరుడు ఎన్నోశక్తులు గలవాడు సాటిలేని పురుషుడు, శిరస్సున అర్ధ చంద్రుని ధరించినవాడు యోగులు శివుని సర్వాంతర్యామిగా తలచి సదా ఆరాధిస్తుంటారు. విద్వాంసులు సంసార భయాన్ని పోగొట్టే దైవంగా పరమశివుని గురించి కీర్తిస్తుంటారు. సర్వకర్మసాక్షి వరప్రదాత అయిన ఈశ్వరుడు నీ కూతురు పార్వతిని భార్యగా స్వీకరించడానికి సిద్ధపడుతున్నాడు.

**सते दुहितरं साक्षात् साक्षो विभरुय कर्मणाम्**

**वृणुते करदः शम्भुररुसत्सङ्क्तामतैः पदैः**

నీకు పార్వతి మాతృభావాన్ని పొందగలదు. పరమేశ్వరుడు లోకానికి తండ్రి. ఆయన భార్య లోకమాత కావడం న్యాయం కదా! పార్వతి వధువు. శివుడు వరుడు. నువ్వు కన్యాదాతవి. మేము యాచించే వాళ్లం. ఈ సరి విధానం నీ వంశాభివృద్ధికి యోగ్యంగా ఉంది. ఇన్ని మాట లెందుకు? ఎవడు ఇతరులను స్తోత్రము చేయడో, ఎవనికైతే ఇతరులకు నమస్కరిం చవలసిన పని లేదో, అటువంటి పరమేశ్వరునికి నువ్వు నమస్కరించదగినవాడవయ్యావు. అందువల్ల నీ భాగ్యం అనన్యమైంది అంటూ అంగీరస మహర్షి తమ ఆగమన ప్రయోజనాన్ని హిమవంతునికి వివరించి చెప్పాడు.

**कन्यावरणम्**

1. **मुनयः हैमवतं पुरं प्रेक्ष्य कि मेनिरे?**

**మునయః హైమవతంపురం ప్రేక్ష్య కిం మేనిరే?**

**(మునులు హిమవంతుని పురమును చూచి ఏమని తలంచిరి?)**

జ.అంగీరసుడు మొదలైన సప్తర్షులు అరుంధతిని వెంటబెట్టుకొని శివుని భార్యగా పార్వతీ దేవిని అడుగుటకు హిమవంతుని పట్టణానికి వెళ్లారు. వారు ఆ పట్టణ సౌందర్యానికి ఆశ్చర్యపడి భూలోకంలోని మానవులు కష్టపడి యజ్ఞాలు తపస్సులు చేసి స్వర్గాన్ని చేరటం వృథాశ్రమయని, హిమవంతుని పట్టణం స్వర్గం కంటే మిన్నగా ఉన్నదని తలంచిరి.

**अथ ते मुनयो दिव्याः प्रेक्ष्य हैमवतं परम ।**

**स्वर्गाभिसन्धि सुकृतं वञ्चनामिव मेनिरे ।।**

**कविपरिचयः** మహాకవి కాళిదాసు రాసిన **कुमारसम्भवम्** అనే మహాకావ్యం నుంచి గ్రహించారు.

2. **हिमालयः मतिथोन् कथमर्चयामास**

**(హిమవంతుడు అతిథులను ఏ విధంగా పూజించాడు)**

**జ.** అంగీరసుడు మొదలైన సప్తర్షులు అరుంధతిని వెంటబెట్టుకొని శివునికి భార్యగా పార్వతీదేవిని అడగడానికి హిమవంతుని పట్టణానికి వెళ్లారు. హిమవంతుడు పూజ్యులైన సప్తర్షులకు ఎదురేగి ఆర్ఘ్యపాద్యాదులుతో పూజించి ఆహ్వానించాడు. తర్వాత వారికి మార్గం చూపిస్తూ అంతఃపురంలోకి ప్రవేశపెట్టాడు.

**तानर्घ्यनिर्घ्य मदाय दूरात प्रत्युध्ययौ गिरिः**
**विधिप्रयक्तसत्कारैः स्वयं मार्गस्य दर्शकः**

**सतैराक्तसत्कारैः शुध्दान्तं शुध्दाकर्मभिः**

వారిని ప్రేముబద్దెలతో అల్లిన సముచితాసనాల్లో కూర్చొబెట్టి సత్కరించాడు.

3. **हिमालयः ऋषीन् किमपृच्छत्?**

**(హిమాలయః ఋషీన్ కిమకృచ్ఛత్)**

**హిమవంతుడు ఋషులను ఏమని అడిగెను?**

**జ.** అంగీరసుడు మొదలైన సప్తర్షులు అరుంధతిని వెంటబెట్టుకొని శివునికి భార్యగా పార్వతీదేవిని అడగడానికి హిమవంతుడి పట్టణానికి వెళ్లారు. హిమవంతుడు పూజ్యులైన సప్తర్షులకు ఎదురేగి ఆర్ఘ్య పాద్యాదులతో పూజించి ఆహ్వానించెను. తర్వాత వారికి మార్గాన్ని చూపిస్తూ అంతఃపురంలోకి ప్రవేశపెట్టాడు. వారిని ప్రేమబద్దెలతో అల్లిన సముచితానాల్లో కూర్చొబెట్టి సత్కరించాడు. హిమవంతుడు చేతులు జోడించి వినయంగా ఈ విధంగా పలికాడు. ఓ మహర్షులారా! మీ దర్శనం ఊహించకుండా లభ్యమైంది. మేఘంలేని వర్షంవలె, పుష్పం లేని పండువలె మీ దర్శనం నన్ను ఆనందపరుస్తోంది.

**अपमेघोदयं वर्षमदृष्टकुसुमं फलम् ।**

**अतकि तापपत्रं वि दर्शनं प्रतिभाति मे ।।**

మీ దర్శనం చేతనే నేను పవిత్రుడనయ్యాను. నేటి నుంచి పంచ భూతాల్లో పవిత్రత విషయంలో నేనే అధికుడను కాగలను. సప్తర్షులతో అధిష్ఠించిన ప్రదేశం 'తీర్థం' అని పెద్దలు కీర్తిస్తారు. మీ కోసం ఏం చేయాలో తోచడం లేదు. మీ ఆగమనం కేవలం నన్ను పునీతుణ్ని చేయ డానికి మాత్రమే అని భావిస్తున్నాను. దివ్యర్షు లారా! మీకు ఏ కోరిక లేకపోయినా నా కోసం, నన్ను తరింపజేయడానికి ఏదైనా ఆజ్ఞాపించండి. ప్రభువుల విషయంలో కింకరులు ఆజ్ఞాబద్ధులు కదా! వేయి మాటలెందుకు? నేను, నా భార్య, నా కూతురు పార్వతి మీ సేవ కోసం సిద్ధంగా ఉన్నాం. బాహ్యవస్తువులైన రత్నాలు, బంగారం వంటి వాటిపై మీకు ఆదరమేమీ లేదు కదా? మీ ఆజ్ఞ ప్రకారం నడుచుకోవడానికి సిద్ధంగా ఉన్నాను. ఆనతి ఇవ్వండి''.

एते वयममो दाराः कन्येयं कुलजोवितम्
बूत येनात्र वः कार्यमनास्या बाध्यू वस्तुषु

అని హిమవంతుడు వినయంగా కర్తవ్యాన్ని ఆదేశించమని కోరాడు.

**कविपरिचयः** మహాకవి కాళిదాసు రాసిన **क्कुमारसम्भवम्** అనే మహాకావ్యం నుంచి గ్రహించారు.

4. **मुनिवचनं श्रुत्वा शैलः किमकरोत्?**

**(ముని మాటలు విని హిమవంతుడు ఏమి చేసెను?)**

జ.అంగీరస మహాముని పార్వతీపరమేశ్వరుల కళ్యాణ విషయమై ప్రస్తావించగా ఆ వివాహం హిమవంతునికి పూర్తి అంగీకారమైననూ, భార్య అభిప్రాయానికై మేనాదేవి వంక చూశాడు.

मेने मेनापि तत सर्व पत्यः कार्यमभीप्सितम ।

भवन्तयन्यभिचारष्यो भर्तुरिष्टे पतिव्रताः ।।

**कविपरिचयः** మహాకవి కాళిదాసు రాసిన **क्कुमारसम्भवम्** అనే మహాకావ్యం నుంచి గ్రహించారు.

5. **मेनायः अभिप्रायः कोदृशः**

**(మేనాయః అభిప్రాయః కీదృశః)**

**మేనాదేవి అభిప్రాయం ఎటువంటిది?**

జ.హిమవంతుని భార్య మేనాదేవి కూడా తన భర్త అభిప్రాయాన్ని అనుసరించి పార్వతీ పరమేశ్వరుల కళ్యాణానికి అంగీకరించింది.

मेने मेनापि तत सर्व पत्यः कार्यमभीप्सितम ।
भवन्तयन्यभिचारष्यो भर्तुरिष्टे पतिव्रताः ।।

**गुणसन्धिः**

1. वंश्य + उन्नतिः = वंश्योन्नतिः
2. अतर्कित + उपगातम् = अनर्कितोपगताम्
3. स + उत्कष्टं = सोत्कष्टं
4. कन्या + इयम् = कन्येयम्
5. गुण + उपेतम् = गुणोपेतम्
6. अत्र + उत्तरम = अत्रोत्तरम
7. ऋषीन + आह = ऋषीनाह
8. कण्व + आक्ति = कणवोक्ति
9. राम + ईश्वर = रामेश्वरः
10. गज + इन्द्रः = गजेन्द्रः
11. स + उत्कष्ठम = सोत्कष्ठम्

**वृध्दिसन्धिः**

1. त्वाय + एवम = त्वयैवम
2. सह + एव = सहैव
3. अघ + एषा = अघैषा
4. पञ्च + एव = पञ्चैव

**सवर्णदीर्घ सन्धिः**

1. स्वर्ग + अभिसन्धिः = स्वर्गाभिसंधि
2. ताम्र + अधरः = ताम्राधरः
3. तस्य + आसोत् = तस्यासोत्
4. येन + अत्र = येनात्र

5. अत्र + अंशः = अत्रांशः
6. सोताया + असौ = सोतायासौ
7. इति + इवा = इतीवा
8. इति + इहमानः = इतीहमानः
9. न + अत्र = नात्र
10. तस्य + अपि = तस्यापि
11. विध्या + अर्थिः = विध्यार्थिः
12. भिक्षा + असि = भिक्षासि
13. गुरु + उत्तमः = गुरूत्तमः

**यणादेश सन्धिः**

1. महति + अपि = महत्यापि
2. प्रति + उवाच = प्रत्युवाच
3. इति + उक्तवति = इन्युक्तवति
4. वहतु + अभिख्याम = वहत्वभिख्याम्
5. द्राक्ष्यामि + अहो = द्राक्ष्यास्यहो
6. प्रति + उघ्ययौ = प्रन्युघ्ययौ
7. इति + उवाच = इत्युवाच
8. नदी + एका = नध्योका
9. इति + आज्ञाम् = इत्याज्ञाम
10. पुन + अगरच्छति = पुवरागच्छति
11. इति + आदयः = इत्यादयः
12. प्रति + उथ्थानाम् = प्रन्युथ्थानाम्

**अकारलोपसन्धः**

1. सः + अपि = सोऽपि
2. कः + अपि = कोऽपि
3. श्रण्वतो + अस्य = श्रुण्वतोऽस्य

**विसर्गतापसन्धिः**

1. सर्वः + एव = सर्वःएव
2. उपजातः + एवंम् = उपजातएवंम्
3. विन्यस्तः + इव = विन्यस्त इव

**वसर्ग सन्धिः**

1. पुनः + अपि = पुनरपि
2. कः + अपि = कोऽपि
3. तुल्यः + चेत् = तुल्यश्चेत्

**सन्द र्भवाक्यानि**

**1. सन्ततिः शुद्धवंश्यातु परत्रोह च शर्मणे**

**कविपरिचयः** ఈ వాక్యం మహాకవి కాళిదాసు రాసిన ''రఘువంశము'' అనే మహాకావ్యం నుంచి స్వీకరించిన **राजदम्पत्यीः गुरुदर्शनम्** అనే పాఠ్యభాగం లోనిది.

**सन्दर्भः** వశిష్ఠ మహర్షి ఆశ్రమానికి వెళ్లిన దిలీపుడు తనకు సంతానము లేదంటూ, తన మనోవ్యధను వశిష్ఠుడికి తెలియజేసే సందర్భం.

**भावः** పవిత్ర వంశంలో సంతానం ఈ లోకం, పరలోకాల్లో కూడా సుఖాన్ని కలిగిస్తుంది.

**2. इक्ष्वाकूणां दुरापेऽये त्वदधोना हि सिद्धयः**

**कविपरिचयः** ఈ వాక్యం మహాకవి కాళిదాసు రాసిన ''రఘువంశము'' అనే మహాకావ్యం నుంచి స్వీకరించిన **राजदम्पत्यीः गुरुदर्शनम्** అనే పాఠ్యభాగం లోనిది.

**सन्दर्भः** వశిష్ఠ మహర్షి ఆశ్రమానికి వెళ్ళిన దిలీపుడు తనకు సంతానం లేదంటూ, తన మనోవ్యధను వశిష్ఠుడికి తెలిపే సందర్భం.

**भावः** కార్యసిద్ధులైన నీ యందు స్వాధీనమై ఉన్నవి కదా!

3. **सुप्तमीन इव ह्रदः**

**कविपरिचयः** ఈ వాక్యం మహాకవి కాళిదాసు రాసిన ''రఘువంశము'' అనే మహాకావ్యము నుంచి స్వీకరించిన **राजदम्पत्यीः गुरुदर्शनम्** అనే పాఠ్యభాగం లోనిది.

**सन्दर्भः** దిలీపుడు తనకు సంతానం లేకపోవడానికి కారణం అడిగితే, ఆయన దివ్యదృష్టితో చూస్తూ క్షణకాలం నిశ్చలంగా ఉండెను. ఆ సమయంలో మహర్షి స్థితిని కవి వర్ణించే సందర్భం లోనిది.

**भावः** వశిష్ఠ మహర్షి నిదురించిన చేపలు గల సరస్సులా ఉండెను.

4. **प्रतिबध्नाति हि श्रेयः पूज्यपूजान्यतिक्रमः**

**कविपरिचयः** ఈ వాక్యం మహాకవి కాళిదాసు రాసిన 'రఘువంశము'' అనే మహాకావ్యం నుంచి స్వీకరించిన **राजदम्पत्यीः गुरुदर्शनम्** అనే పాఠ్యభాగం నుంచి గ్రహించారు.

**सन्दर्भः** వశిష్ఠుడు దిలీపునకు సంతానం లేకపోవడం వల్ల కామధేనువు శాపం కారణమని తెలుపుతూ పూజ్యులను గౌరవించాలని ఉపదేశించే సందర్భం లోనిది.

**भावः** పూజ్యులను పూజింపక పోవుట వల్ల శ్రేయస్సుకు ఆటంకం కలుగుతున్నది.

5. **प्रीता कामदुघा हि स ।**

**कविपरिचयः** ఈ వాక్యం మహాకవి కాళిదాసు రాసిన 'రఘువంశము'' అనే మహాకావ్యం నుంచి స్వీకరించిన **राजदम्पत्यीः गुरुदर्शनम्** అనే పాఠ్యభాగం నుంచి గ్రహించారు.

**सन्दर्भः**వశిష్ఠ మహర్షి దిలీపుడికి సంతానం లేకపోవుడానికి కారణం తెలిపి నందినీ ధేనువును సేవిస్తే సంతానం పొందొచ్చని తెలిపే సందర్భములోనిది.

**अर्थः**

**स** - ఆ నందిని ధేనువు

**प्रीता** - సంతోషించునదై

**कामदुघा** - నీ కోరికను నెరవేర్చగలదు.

1. **विनियोगप्रसादा हि किङ्कराः प्रभाविष्णुषु ।**

**परिचयः** ఈ వాక్యం మహాకవి కాళిదాసు రాసిన **कुमार सम्भवम्** అనే మహాకావ్యం నుంచి గ్రహించిన **कन्यावरणम्** అను పాఠ్యభాగంలోనిది.

**सन्दर्भः** అరుందతీ సమేతులైన సప్త ఋషులు పరమేశ్వరుని కోసం పార్వతిని భార్య అడుగడానికి హిమవంతుని దగ్గరకు వెళ్లారు. హిమవంతుడు వినయమును ప్రదర్శిస్తున్న సందర్భంలోనిది వాక్యం.

**अर्थः**

**प्रभविष्णुषु** - ప్రభువుల విషయాల్లో

**किङ्कराः** - సేవకులు

**विनियोगप्रसादा हि** - ఆజ్ఞాబద్ధులు కదా?

**भावः** ప్రభువుల విషయాల్లో సేవకులు ఆజ్ఞాబద్ధులు కాదా?

2. **अशीय्या हि पितुः कन्या सद्भर्तु प्रतिपादिता**

**परिचयः** ఈ వాక్యం మహాకవి కాళిదాసు రాసిన **कुमार सम्भवम्** అనే మహాకావ్యం నుంచి గ్రహించిన **कन्यावरणम्** అనే పాఠ్యభాగంలోనిది.

**सन्दर्भः** హిమవంతుడితో అంగీరసుడు వాక్కుతో అర్థమునువలె, నీ కూతురు పార్వతితో పరమేశ్వరుడు కూర్చదగినవాడని ఉపదేశిస్తున్న సందర్భంలోని వాక్యమిది.

**अर्थः**

**सद्भर्तु** = మంచి భర్తను

**प्रतिपादिता** = ఇవ్వబడిన

**कन्या** = కుమార్తెను

**पितुः** = తండ్రి యొక్క

**आशंय्याहि** = దుఃఖాన్ని తొలగించేది అగును కదా.

**भावः** మంచి భర్తకు ఇచ్చిన కుమార్తెను తండ్రి దుఃఖమును తొలగించేది అగును కదా?

3. **प्रायेण गृहिणोनेत्राः कन्यार्थेषु कुटुम्बिनः**

**परिचयः** ఈ వాక్యం మహాకవి కాళిదాసురాసిన **कुमार सम्भवम्** అనే మహాకావ్యం నుంచి గ్రహించిన **कन्यावरणम्** అనే పాఠ్యభాగం లోనిది.

**सन्दर्भः** దేవర్షి అంగీరసుని మాటలకు, పార్వతి అభినయమునకు తృప్తిచెంది హిమవంతుడు భార్తయైన మేనాదేవి ముఖం వైపు చూచెనని కవి తెలియజేసే సందర్భములోనిది వాక్యమిది.

**अर्थः**

**प्रायेण** = తరచుగా

**भर्तुः** = గృవస్థులు

**कन्यार्थेषु** = కన్యల విషయములందు

**गृहिणोनेत्राः** = భర్తయే నేత్రముగా కలిగిన వారగుదురు.

**भावः** తరచుగా గృవస్థులు కన్యల విషయాల్లో భర్తయే నేత్రముగా కలిగిన వారగుదురు.

4. **भवन्त्यन्यभिचारियो भर्तुरिष्टे पतिव्रताः**

**परिचयः** ఈ వాక్యం మహాకవి కాళిదాసురాసిన **कुमार सम्भवम्** అనే మహాకావ్యం నుంచి గ్రహించిన **कन्यावरणम्** అనే పాఠ్యభాగం లోనిది.

**सन्दर्भः** పార్వతి వివాహ సమయంలో హిమవంతుడు మేనాదేవి వైపు తిరిగెను. మేనాదేవియు భర్త అభిప్రాయమునకు అంగీకారం తెలిపెనని కవి తెలియజేస్తున్న సందర్భములోనిది.

**भावः** లోకంలో పతివ్రతలు భర్త అభిప్రాయానికి వ్యతిరేకత చూపరు.

**अर्थः**

**पतिव्रताः** = ప్రతివ్రతలైన స్త్రీలు

**भर्तुः** = భర్తయొక్క

**इष्टे** = కోరిక యందు

**अन्यभिचारिज्यः** = అనుకూలమైన మనస్సు కలిగినవారు

**भवन्ति** = అగుచున్నారు

1. **स्वर्गः समुत्सर्पीति मत्येलोकम्**

**परिचयः** ఈ వాక్యం డా.ఎస్.బి. రఘునాధా చార్యులు రాసిన ''**रामविजयम्**'' అనే ఖండ కావ్యం నుంచి గ్రహించిన ''**रामसमागमः**'' అను పాఠంలోనిది.

**सन्दर्भः** శ్రీ రాముడు సీతాదేవిని వివాహం చేసుకొని మిథిలా నగరం నుంచి అయోధ్యకు బయలు దేరెను. ఆ సమయంలో దేవతలు తమ భర్తలతో విమానముల్లో ఆకాశాన తిరుగుతూ రాముని రాక కోసం నిరీక్షిస్తున్నారనే సందర్భం.

**भावः** స్వర్గలోకం మానవలోకానికి దిగివచ్చిందా అన్నట్లుండెను

**अर्थः**

**स्वर्गः** = స్వర్గ లోకము

**मत्यंलोकम्** = మానవలోకము

**समुत्सर्पीति**= దిగివచ్చిందా అన్నట్లుండెను

2. **मूर्छा हि चैतन्यमहो जहार ।**

**परिचयः** ఈ వాక్యం డా.ఎస్.బి. రఘు నాధాచార్యులు రాసిన ''**रामविजयम्**'' అనే ఖండకావ్యం నుంచి గ్రహించిన ''**रामसमागमः**'' అనే పాఠంలోనిది.

**सन्दर्भः** శ్రీ రాముడు సీతాదేవిని వివాహం చేసుకొని మిథిలా నగరం నుంచి అయోధ్యకు బయలుదేరెను. సమస్త లోకం రాముని కోసం నిరీక్షిస్తున్నారు. ఆ సమయంలో ఆకాశంలో దుశ్శకునాలు సంభవించాయి. దీనికి కారణం విశ్వామిత్రుడి రాక కారణమని తెలిపి దశరథుడు మూర్ఛ పొందే సందర్భం.

**अर्थः**

**अहो** = ఔరా దశరథుడు

**चैतन्यम्** = చైతన్యం కోల్పోయి

**मूर्छा** = మూర్ఛను

**जहार हि** = పొందును కదా!

**भावः** ఔరా! దశరథుడు చైతన్యం కోల్పోయి మూర్ఛను పొందును కదా!

**3. परा विभूतिहि परात्परस्य ।**

**परिचयः** ఈ వాక్యం డా.ఎస్.బి. రఘునా.దాచార్యులు రాసిన ''**रामविजयम्**'' అనే ఖండకావ్యం నుంచి గ్రహించిన ''**रामसमागमः**'' అనే పాఠంలోనిది.

**सन्दर्भः** శ్రీ రాముడు సీతాదేవిని వివాహం చేసుకొని మిథిలానగరం నుంచి అయోధ్యకు బయలుదేరెను. సమస్త లోకం రాముని కోసం నిరీక్షిస్తుండెను. ఆ సమయములో ఆకాశంలో దుశ్శకునాలు సంభవించాయి. ప్రజలు రామునికి శుభములు కలుగవలెననుచూ రాముడే పరమాత్ముడని తలచే సందర్భం.

**अर्थः**

**परात्परस्य** = పరమాత్మ యొక్క

**पराविभूतिः** = పరావిభూతియే

**हि** = రాముడు గదా!

**भावः** పరమాత్మ యొక్క పరావిభూతియే రాముడుగదా! అని భావం.

**1. राजन ! अमूल्यमेतद्रत्नम् !**

**परिचयः** ఈ వాక్యం ''**विक्रमार्क चरितम्**'' పంచమోపాఖ్యానము నుంచి గ్రహించిన ''**विक्रमस्य वदान्यता**'' అనే పాఠంలోనిది.

**सन्दर्भः** ఒకరోజు రత్నాల వ్యాపారి ఒక ప్రకాశవంతమైన రత్నం విక్రమార్కునికి చూపాడు. దేదీప్యమానంగా ప్రకాశిస్తున్న ఆ రత్నాన్ని పరిశీలించి వెల నిర్ణయించమని రాజు రత్న పరీక్షకులకు ఇచ్చాడు. వారు రత్నం పరిశీలించి రాజుతో పలుకుతున్న సందర్భంలోనిది.

**अर्थः**

**राजन्** = ఓ రాజా!

**एतत् रत्नम्** = ఈ రత్నము

**अमूल्यम्** = వెలకట్టలేనిది

**भावः** ఓ రాజా! ఈ రత్నము వెలకట్టలేనిది (అమూల్యమైంది)

**2. महानध्युत्तरणं बुध्दिमता वजनोयम्**

**परिचयः** ఈ వాక్యం ''**विक्रमार्क चरितम्**'' పంచమోపాఖ్యానము నుంచి గ్రహించిన ''**विक्रमस्य वदान्यता**'' అనే పాఠంలోనిది.

**सन्दर्भः** రాజాజ్ఞను అనుసరించి రత్నాలను తీసుకొస్తున్న సేవకునికి మార్గమాధ్యంలో గొప్ప వర్షము వచ్చింది. నది పొంగి ప్రవహిస్తోంది. నదిని దాటడం సాధ్యం కాక పోవడంతో నావికుడిని నదిని దాటించమని అడిగాడు. అప్పుడు నావికుడు సేవకునితో పలికే సందర్భంలోనిది.

**अर्थः**

**महानदो** = మహానది

**उत्वरणं** = దాటుట

**बुध्दिमता** = బుద్ధిమంతునిచే

**वजनोयम्** = వదలిపెట్టదగినది

**भावः** మహానదిని దాటుట బుద్ధిమంతునిచే వదలిపెట్టదగినది.

3. **किमेवमौदार्य त्वयि विध्यते?**

**परिचयः** ఈ వాక్యం ''**विक्रमार्क चरितम्**'' పంచమోపాఖ్యానం నుంచి గ్రహించిన ''**विक्रमस्य वदान्यता**'' అనే పాఠంలోనిది.

**सन्दर्भः** సింహాసనం అధిష్టించబోతున్న బోజమహారాజుకు, విక్రమార్కుని ఔదార్యం గురించి బోజరాజును ప్రశ్నించే సందర్భంలోనిది.

**अर्थः**

**एवं** = ఈ విధమైన

**औदार्यम्** = ఔదార్యము

**त्वयि** = నీయందు

**विध्यते?** = ఉన్నదా!

**भावः** ఈ విధమైన ఔదార్యము నీయందు ఉన్నదా!

1. **स एव मां रक्षतु ।**

**परिचयः** ఈ వాక్యం వ్యాస మహర్షి రాసిన భాగవతంలోని అష్టమస్కందం నుంచి గ్రహించిన ''**गजेन्द्रमोक्षः**'' అనే పాఠ్యభాగం నుంచి గ్రహించారు.

**सन्दर्भः** గజేంద్రుడికి బలక్షయం కాగా భగవంతుని శరణజొచ్చి ప్రార్థిస్తున్న సందర్భంలోనిది.

**भावः** ''అతడే నన్ను రక్షించుగాక'' అని గజేంద్రుడు శ్రీమన్నారాయణుని శరణుజొచ్చెను.

2. **नारायण! अखिलगुरो! भगवन् नमस्ते!**

**परिचयः** ఈ వాక్యం వ్యాస మహర్షి రాసిన భాగవతంలోని అష్టమస్కందం నుంచి గ్రహించిన ''**गजेन्द्रमोक्षः**'' అనే పాఠ్యభాగం నుంచి గ్రహించారు.

**सन्दर्भः** మొర విని నారాయణుడు ప్రత్యక్షంకాగా గజేంద్రుడు తొండంతో పద్మం ఎత్తి పై మాటలతో నమస్కరించే సందర్భంలోనిది.

**भावः** గజేంద్రుడు నారాయణుడు ప్రత్యక్షం కాగానే నారాయణా! అఖల గురూ! భగవాన్ నీకు నమస్కారం అని నమస్కరించాడు.

1. **भवति भिक्षां देहि**

**परिचयः** బాలగణపతి భట్టు రాసిన శ్రీ శంకరాచార్యస్య చరిత్రలోని ''**श्री शङ्कराचार्यस्य बाल्यम्**'' అను

పాఠ్యభాగం నుంచి గ్రహించారు.

**सन्दर्भः** ఒకానొకప్పుడు శంకరుడు గురువు వద్ద నివసిస్తూ బిక్ష కోసం ఒకానొక నిర్ధనుడైన, బీద బ్రాహ్మణుని ఇంటికి వెళ్లాడు. బిక్ష అడిగే సందర్భంలోనిది.

**भावः** తల్లి! బిక్షనువెయ్యి

**अर्थः**

**भवति** = అమ్మా

**भिक्षां** = బిక్షను

**देहि** = వేయుము

**2. शोकेन बुध्दिः भ्रष्टा भवति?**

**परिचयः** బాలగణపతి భట్టు రాసిన శ్రీ శంకరాచార్య చరిత్రలోని ''**श्री शङ्कराचार्यस्य बाल्यम्**'' అనే పాఠ్యభాగం నుంచి గ్రహించింది.

**सन्दर्भः** శంకరుడు అల్పాయుష్కుడని తెలిసి తల్లి దుఃఖిస్తుండగా, శంకరుడు ఆమెను ఓదార్చుతున్న సందర్భంలోనిది.

**अर्थः**

**शोकेन** = శోకం చేత

**बुध्दिः** = బుద్ధి

**भवति** = నశిస్తుంది

**भावः** శోకముచేత బుద్ధి నశిస్తుంది.

**3. कियदस्य मे बालकस्यायु आयुः**

**परिचयः** బాల గణపతి భట్టు రాసిన శంకరాచార్య చరిత్రలోని ''**श्री शङ्कराचार्यस्य बाल्यम्**'' అనే పాఠ్యభాగం నుంచి గ్రహించారు.

**सन्दर्भः** అగస్త్యుడు మొదలైన మహర్షులు శంకరాచార్యుని దర్శించడానికి, తల్లియైన ఆర్యాంబ వారికి స్వాగత సత్కారాది కార్యక్రమాలు చేసి తన కుమారుడైన శంకరుని ఆయువు గురించి వారిని అడిగే సందర్భంలోనిది.

**अर्थः**

**मे** = నా

**बालकस्या** = బాలుని యొక్క

**कियत्** = ఎంత

**भावः** ఈ బాలుని ఆయువు ఎంత.

**विग्रहवाक्यानि समासाः**

**तृतियातत्पुरुषः**

1. सारगुरवः = सारेण गुरवः
2. भक्तिनम्रम् = भक्त्या नम्रम्
3. वंशोन्नतिः = वंशस्य उन्नति

षष्टीतत्पुरुष समासः

1. वसुधाधिपः = वसुधायाः अधिपः
2. वसिष्टाश्रमम् = वसिष्टस्य आश्रमम्
3. उद्वाहविधिः = उद्वाहस्य विधिः
4. वंशोयोन्नति = वंशस्य उन्नतिः
5. मुनिपरंपरा = मुनीनां परंपरा

बहुव्रीहि समास

1. तिग्मरश्मिः = तिग्मः रश्मयः यस्य सः
2. विनीतवेषः = विनीतः वेषः यस्य सः
3. रमणीयमूर्ति = रमणीया मूर्तिः यस्य सः
4. उध्दतवाक् = उध्दता वाक यस्य सः
5. विनियोगप्रसादाः = विनियोगः एव प्रसादः योषां ते
6. त्रिलोचनः = त्रीणि लोचनानि यस्य सः
7. त्रिलोचनवधूः = त्रिलोचनस्य वधूः

नञ तत्पुरुष समासः

1. अनिन्ध्या = ननिन्ध्या
2. अतर्कितंम् = नतर्कितम्
3. अतन्द्रितः = नतन्द्रितः
4. अशोच्या = नशोच्या
5. अतंद्रितः = नतद्रितः
6. अभवः = नभवः
7. अजातः = नजातः
8. अनश्वः = न अश्वः
9. अनाकारी = न आकारी
10. अनंजनम् = नअंजनम्
11. अनभिन्यक्तिः = न अभन्याक्तिः

सुभाषितानि

1. विध्या प्रशंसा

   1. अपूर्वः कोऽवि कोशोऽयं विध्यते तव भारति।

व्ययतो वृध्दिमायाति क्षयमायाति संश्चयात्

2. मातेव रक्षति पितेव हिते नियुंक्ते
कान्तेवचाभिरमयत्यपनीय खेदम् ।
लक्ष्मो तनोतिवितनोति च दिक्षु कोर्सिम्
किं किं न साधयाति कल्पलतेव विध्या ।।

3. वज्रादपि कठोराणि मृदूनि कुसुमादपि ।
लोकोत्तराणां चेतांसि को हि विज्ञातुमर्हीत ।।

4. परोपकाराय फलन्ति वृक्षाः परोपकाराय वहन्ति नध्यः
परोपकाराय दहन्ति गावः परोपकरार्थमिदं शरीरम्

5. पद्माकरं दिनकरो विकचं करोदि
चन्द्रो विकासयनि कैरवचक्रवालम्
नाभ्यर्थिती जलधरोऽवि जलं ददाति
सन्तः स्वयं परहिने विहिताभियोगाः

6. मनस्वो म्रियते कामं कार्पण्यं न तु गच्छति
अपि निवणिमायाति नानलो याति शोतताम्

7. गुणवज्ञनसंपकध्यिाति स्वलपोऽपि गौरवम् ।
पुष्यमालानुषंगेण सूत्रं शिरसि घार्यते ।।

8. महात्मनोऽनुगृहणन्ति भजमानान् रिपूनपि
सपत्नः प्रपयन्त्योब्धं सिन्ध्यवो नगानिम्नगाः

శబ్దములు: వచనాంతర రూపములు

| | एक वचनं | द्विवचनं | बहुवचनं |
|---|---|---|---|
| 1. | पितरम् | पितरो | पितृन् |
| 2. | पितरि | पित्रोः | पितृषु |
| 3. | मातरम् | मातरौ | मातृः |
| 4. | धेनुः | धेनूः | धनूवः |
| 5. | धेनुम् | धेनू | धेनुषु |
| 6. | धन्वाम्, धेनौ | धेन्वोः | धेनुषु |
| 7. | वधूः | वध्वौ | वध्वः |
| 8. | वध्वौ | वधूभ्याम् | वधूभ्यः |
| 9. | वध्वाम् | वध्वोः | वधूषु |
| 10. | वारिणि | वारिणीः | वारिषु |
| 11. | मृदु | मृदुनी | मृदुनिः |
| 12. | मृदुना | मृदुभ्याम् | मृदुभिः |

ధాతువులు: పబ్లిక్ పరీక్షలో రావడానికి అవకాశం ఉన్న వచనాంతర రూపములు

| ఏక | ద్వి | బహు |
|---|---|---|
| 1. अपश्यत् | अपश्यताम् | अपश्यन् |
| 2. अपश्यम् | अपश्याव | अपश्याम |
| 3. पश्येः | पश्येतम् | पश्येत |
| 4. नश्यति | नश्यतः | नश्यन्ति |
| 5. नश्योत् | नशयेताम् | नस्येयुः |
| 6. तिष्टामि | तिष्टावः | तिष्टामः |
| 7. नशिष्यति | नशिष्यतः | नशिष्यन्ति |
| 8. तिष्टामि | तिष्टावः | तिष्टामः |
| 9. लभते | लभेते | लभन्ते |
| 10. जायताम् | जायेताम् | जायन्ताम् |

సమాసములు – పబ్లిక్ పరీక్షలో అడగడానికి అవకాశం ఉన్న విగ్రహవాక్యములు

1. मुनिपरम्परा - मुनीनां परम्परा

   మునిపరంపర – మునినాం పరంపర

2. सारगुरवः - सारेण गुरवः

   సారగురవః – సారేణ గురువః

3. विनियोगप्रसादाः - विनियोगः एव प्रसादः येषांते

   వినియోగప్రసాదాః – వినియోగాః యేవ ప్రసాదః యేషాంతే.

4. भक्तिनम्रम् - भक्त्या नम्रम्

   భక్తినమ్రమ్ – భక్త్యా నమ్రమ్

5. अशोच्या - नशोच्या

   అశోచ్యా – నశోచ్యా

6. त्रिलोचनवधूः - त्रिलोचनस्य वधः

   త్రిలోచనవధూః – త్రిలోచనస్య వధూః

7. तिग्मरश्मिः - तिग्माः रश्मयः यस्या सः

   తిగ్మరశ్మిః – తిగ్మాః రశ్మయః యస్యసః

8. विनीतवेषः - विनीतः वेषः यस्य सः

   వినీతవేషః – వినీతః వేషః యస్యసః

9. रमणेयमूर्तिः - रमणीया मूर्तिः यस्य सः

రమణీయమూర్తిః – రమణీయ మూర్తిః యస్య సః

10. उध्दतवाक् - उध्दता वाक् यस्य सः

11. विप्रोत्तमः - विप्रेषु उत्तमः

విప్రోత్తమః – విప్రేషు ఉత్తమః

12. जायापती - जाया च पतिश्च

జాయాపతి – జాయా చ పతిచ్చ

13. उमापतिः - उमायाः पतिः

ఉమాయపతి – ఉమాయః పతీః

14. शुभलग्नः - शुभश्चासौ लग्नश्च

శుభలగ్నః శుభచ్చ సౌ లగ్నచ్చ.

15. गुरुगृहम् - गुरोः गृहम्

గురుగృహమ్ – గురోః గుహమ్

16. आकश्चना - नास्ति किश्चन यस्याः सा

అంకించనా – నాస్తికించన యస్యః సౌ

17. कमलालया - कमलं आलयः सरूपाः सा

కమలాలయ – కమలం ఆలయః యస్యాః సా

18. नृपापवादः - नृपस्य अपवादः

నృపాపవాదః – నృపస్య అపవాదః

19. नृपापवादः - नृपस्य अपवादः

నృపాపవాదః – నృపస్య అపవాదః

20. राजगृहम् - राज्ञः गृहम्

రాజగృహమ్ – రాజ్ఞ గృహమ్

### పబ్లిక్ పరీక్షలో రావడానికి అవకాశం ఉన్న సంస్కృత వ్యాకరణం

1. येन + अत्र = येनत्र (स।। सन्धिः)

యేన + అత్ర = యేనాత్ర

2. तस्य + आसोत् = तस्यासोत् (स।। सन्धिः)

తస్య + అసీత్ = తస్యాసీత్

3. कन्या + इयम् = कन्येयम् (गुणसन्धिः)

కన్య + ఇయమ్ = కన్యేయమ్

4. इति + उवाच = इत्युवाच (यणादेश सन्धिः)

ఇతి + ఉవాచ = ఇత్యువాచ

5. इति + इव = इतीव

ఇతి + ఇవ = ఇతీవ

6. द्रक्ष्यामि + अहो = द्रक्ष्याम्यहो (यणादेश सन्धिः)

ద్రక్ష్యామి + అహో = ద్రక్ష్యామ్యహో

7. वंश्य + उन्नति = वंश्योन्नति

వంశ్య + ఉన్నతిః = వంశోన్నతిః

8. अतर्कित + उपागतम् = अतीर्कतोपागतम्

అతర్కిత + ఉపాగతమ్ = అతర్కితోపాగతమ్

9. विन्यस्त + इव = विन्यस्तइव

విన్యస్తః + ఇవ = విన్యస్తఇవ

10. न + उदभूत् = नोदभूत्

న + ఉదభూత్ = నోదభూత్

11. सर्वदा + एव = सर्वैदैव

సర్వదా + ఏవ = సర్వదైవ

12. प्रति + उध्ययौ = प्रत्युध्ययौ

ప్రతి + ఉద్యయౌ = పత్యుదయౌ

13. इति + उवाच = इत्युवाच

ఇతి + ఉవాచ = ఇత్యువాచ

14. भूदेव + उत्तम = भूदेवोत्तमः

భూదేవ + ఉత్తమః = భూదేవోత్తమః

15. तत्र + एव = तत्रैव

తత్ర + ఏవ = తత్రైన

16. नर + इन्द्रः = नरेन्द्रः

నర + ఇంద్రః = నరేంద్రః

17. ध्दिजवर्य + अपि = ध्दिजवर्योपि

దిజవర్యః + అపి = దజవర్యోపి

18. सः + अपि = सोऽपि

సః + అపి = సోకపి

19. कमला + आलया = कमलालया

కమల + ఆలయ = కమలాలయ

**रामसमागमः**

**कृतविवाहविधि रामं के के कथमपश्यन**

శ్రీరాముడు సీతాదేవిని వివాహం చేసుకొని మిథిలా నగరం  నుంచి అయోధ్యకు బయలుదేరాడు. ఆ సమయంలో సూర్యుడు తన వంశంలో జన్మించిన రాముని గొప్పదనాన్ని చూడదలచినవాడై రాముని కోసం నిరీక్షిస్తున్నాడు.

**स्ववंशयोन्नति दर्शनार्थं**

**निरीक्षते संप्रति तिग्मरश्मिः**

కేవలం సూర్య భగవానుడే కాక సమస్త లోకం సీతాదేవి హృదయ పద్మంలో తిరుగుతున్న శ్రీ రాముడనే తుమ్మెదను చూడటానికి ఉవ్విళ్ళూరు చున్నారు. స్వర్గలోకం మానవ లోకానికి దిగివచ్చిందా! అని పురప్రజలు ఆశ్చర్యపోయే విధంగా దేవతలు తమ భార్యలతో విమానాల్లో ఆకాశంలో తిరుగుతున్నారు. సమస్త ప్రజలందరు శుభప్రదమైన వస్తువులను చేతుల్లో ధరించి, పద్మాలతో అలంకరించిన మార్గాల్లో కళ్యాణ మూర్తి రాముని కోసం సంతోషంతో ఎదురు చూస్తున్నారు.

**प्रजासमस्ताः शुभवस्तुहस्ताः ।**

**पश्यन्ति सोत्कणठामतस्तध्य ।।**

ఇంతలో ఎవరు ఉహించని విధంగా ఆకాశంలో నల్లని మేఘాలు కమ్ముకున్నాయి. దట్టమైన చీకట్లు అలముకున్నాయి. ఆకాశంలో  భయంకరమైన ధ్వనులు వ్యాపించాయి. ఇదంతా చూస్తున్న ప్రజలు కలవరపడిరి. కళ్యాణ మూర్తి శ్రీ రాముడు వస్తుం డగా ఈ అపశకు నాలు ఏమిటని ప్రజలు భయపడుతూ, రామునికి జయాలు కలుగాలని తలిచారు. పరామాత్మత్రము తెలసినవారు పరమాత్మతత్రమే శ్రీరాముడని భావించి, ఇదంత అతని లీలగా భావించి శుభాలు కలగాలని కోరారు.